

వజ్రోత్సవాల నిర్వహణకు ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మిర్చి రైతు కంట్లో.. కారం

- తెగుళ్లతో పడిపోయిన దిగుబడి
- గతేడాది కన్నా సగం తగ్గిన ధర
- అప్పుల పాలైన రైతులు
- నాగర్‌కర్నూల్ జిల్లాలో 14,795 ఎకరాల్లో పంట సాగు
- జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలంలో 3 వేల ఎకరాల్లో..


తాడూరు మండలం చెన్నోళ్ల కాలనీలో తెగుళ్లతో ఎండుతున్న మిర్చి పంట

తాడూరు/వడ్డేపల్లి, జనవరి 7: గతేడాది లాభాలను తెచ్చి పెట్టిన మిర్చి పంట ఈ సారి రైతులకు అపార నష్టం మిగిల్చింది. తెగుళ్లతోపాటు వాతావరణ మార్పుల కారణంగా దిగుబడి తగ్గిపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దాంతో పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని నాగర్‌కర్నూల్ జిల్లాలోని రైతులతో పాటు జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల్లో 2022-23 సంవత్సరానికి గాను 6,277 ఎకరాల్లో మిర్చి సాగు చేయగా, 2023-24 సంవత్సరానికి గాను అధికంగా 14,795 ఎకరాల్లో సాగు చేశారు. గత ఏడాది అధిక లాభాలు రావడంతో ఈ సారి సాగు పెరిగింది. అయితే వాతావరణ మార్పుల వల్ల విపరీతమైన మంచు కురవడంతో మిరప పంట అనేక రకాల తెగుళ్ల బారిన పడింది. దాంతో పంట ఎదుగుదల లేక ఆశించిన స్థాయిలో పూత, పిందె రాలేదు. ఫలితంగా గత ఏడాది ఎకరాకు 25-40 క్వింటాళ్ల దిగుబడి రాగా, ఈ ఏడాది ఐదు నుంచి 10 క్వింటాళ్లకే పరిమితమైంది. దాంతో పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానికితోడు మిర్చికి గత ఏడాది బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.20,000 రూ.25,000 ధర ఉండగా.. ఈ ఏడాది రూ.10,000 నుంచి రూ.15,000 లోపే ధర ఉండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు సుమారు రూ.లక్షకు పైగా పెట్టుబడులు పెట్టామని, అటు దిగుబడి, ఇటు ధర లేకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.


తాడూరు మండలం యాదిరెడ్డిపల్లిలో రైతులు ఆరబెట్టిన మిర్చి


మిర్చిని మార్కెట్‌కు తరలించడం కోసం బస్తాల్లో నింపుతున్న రైతులు

పురుగు మందుల డబ్బులూ రావడం లేదు

- ఆత్మహత్యలే శరణ్యమంటున్న వడ్డేపల్లి మండల రైతులు
- మొదట్లో రూ.40 వేలు ఉన్న ధర ప్రస్తుతం రూ.8,000లకు తగ్గుదల

జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలంలో 3,000 ఎకరాల్లో రైతులు మిరప పంటను సాగు చేశారు. గత ఏడాది క్వింటాలుకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ధరలు ఉండగా, ఈ సారి రూ.8,000 నుంచి రూ.14,000 వరకు మాత్రమే ఉన్నాయని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టామని, కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని అంటున్నారు. కొందరు రైతులు వచ్చిన కాడికి అమ్ముకుంటుండగా.. మరికొందరు ఏసీ గోదాంలలో నిల్వ ఉంచి రుణాలు తెచ్చుకుంటున్నారు. కొన్ని కంపెనీలు ఎకరాకు 20 నుంచి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని విత్తనాలను అంటగట్టాయని, తీరా అవి నకిలీవి కావడంతో ఎనిమిది క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదటి కోత కోశామని, రెండో కోతకు కూలీలు దొరకవడం లేదని అంటున్నారు.

ఊహించని నష్టం



మిరప సాగులో ఈసారి వచ్చిన నష్టాన్ని ఎన్నడూ చూడలేదు. ఐదెకరాల్లో పంట సాగు చేశా. గతేడాది అంతో ఇంతో లాభాలు రాగా, ఈ సారి అప్పులను మూటగట్టుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి, ఆదుకోవాలి.

- భీమయ్య, చెన్నోళ్లకాలనీ, తాడూరు

ఈ తెగుళ్లు ఎన్నడూ చూడలే..



వాతావరణ మార్పుల కారణంగా మిరప పంటలో ఎన్నడూ చూడని తెగుళ్లు వచ్చాయి. దాంతో దిగుబడి తగ్గింది. ధర కూడా గణనీయంగా పడిపోయింది. లక్షల రూపాయలు అప్పులు చేసి, పంట సాగు చేస్తే నష్టం వచ్చింది. ప్రభుత్వం ఆదుకోవాలి.

- హుస్సేన్, యాదిరెడ్డిపల్లి, తాడూరు


వడ్డేపల్లి మండలం పైపాడులో కల్లాల్లో ఆరబెట్టిన మిరప పంట

ఆత్మహత్యలే శరణ్యం



నేను ఐదు ఎకరాల్లో మిర్చి సాగు చేశాను. ధరలు గతం కంటే సగానికిపైగా తగ్గాయి. పంటకు పిచికారి చేసిన మందులకు అయిన ధరలు కూడా రాకపోవడంతో అప్పు కట్టలేక పోతున్నాం. మార్కెట్‌లో క్వింటాలు రూ.11 వేలకు మించి కొనడం లేదు. మాకు ఆత్మహత్యలే గతి.

- శేషన్న, రైతు, తనగల

పెట్టుబడులు కూడా రావడం లేదు

నేను గత ఏడాది బ్యాగడ రకం మిరప సాగు చేశాను. క్వింటాలు రూ.40 వేలకు అమ్మిన. ఈ సంవత్సరం రూ.8,500లకు కూడా కొనడం లేదు. ఎకరాకు పెట్టుబడి రూ.లక్షకుపైగా అయ్యింది. ఈ ఏడాది కూడా మొదట్లో క్వింటాలుకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ధర పలికింది. పంట చేతికి వచ్చే సరికి ధర పడిపోయింది.

- రాముడు, రైతు, రామాపురం

వైభవాన్ని చాటేలా వజ్రోత్సవాలు

- పాలెం విద్యాసంస్థల వజ్రోత్సవాలకు రానున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్
- ఈనెల 28న నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు

బిజినేపల్లి, జనవరి 7: పాలెంలో సుబ్బయ్య స్థాపించిన విద్యా సంస్థల వైభవాన్ని చాటేలా వజ్రోత్సవాలను నిర్వహించేందుకు పూర్వ విద్యార్థులంతా తోడ్పాటు అందించాలని విద్యా సంస్థల అలుమిని అధ్యక్షుడు బుడ్డయ్య, ప్రధాన కార్యదర్శి మోహన్‌బాబు కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెంలోని తోటపల్లి సుబ్రమణ్యం మెమోరియల్ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం వజ్రోత్సవాల నిర్వహణ కమిటీ 11వ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుడ్డయ్య, మోహన్‌బాబు మాట్లాడారు. వజ్రోత్సవాలకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ముఖ్య అతిథిగా హాజరవ్వనున్నట్లు తెలిపారు. అలాగే 1963 నుంచి 2023 వరకు 60 బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం వేలాదిగా హాజరవనున్నారని, వారికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు. కార్యక్రమం నిర్వహణకు అవసరమయ్యే ఆర్థిక వనరులను పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా పాలెం విద్యా సంస్థల అలుమిని బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని కోరారు. సుబ్బయ్య స్థాపించిన విద్యా సంస్థల్లో చదువుకున్న ప్రతీ ఒక్కరు డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగస్వాములై చదువుకున్న పాఠశాల, కళాశాల రుణం తీర్చుకోవాలని అన్నారు. ధనిక వర్గాలకూ ఉన్నత చదువులు చదివే అవకాశం లేని రోజుల్లో నిరక్షరాస్యులైన సుబ్బయ్య విద్యా సంస్థలను స్థాపించి, లక్షలాది నిరుపేద కుటుంబాల్లో అక్షర వెలుగులు నింపారని కొనియాడారు. వజ్రోత్సవాలను ముందు తరాల వారికి దిక్సూచిలా నిలిచేలా నిర్వహించి, ఆ మహనీయుడికి ఘనంగా నివాళి అర్పిద్దామని కోరారు. వజ్రోత్సవాల నిర్వహణకు 1975 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల తరపున రిటైర్డ్ ప్రిన్సిపాల్ కృష్ణగౌడ్ రూ.60,636 అందజేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు కాశీరెడ్డి గోపాల్ రెడ్డి రూ.50 వేలు, బాలకిష్టయ్య, శారద దంపతులు రూ.10 వేలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వజ్రోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు అనుపటి లక్ష్మీకాంత్, డాక్టర్ అనుపటి మల్లికార్జున్, ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, ఎమిరెడ్డి సుధాకర్ రెడ్డి, గాడి సురేందర్, న్యాయవాదులు ప్రవీణ్, రామచందర్, గోపాలస్వామి, వంగ రామన్ గౌడ్, కొంకలి యాదగిరి, జగదీష్, జమ్ముల దామోదర్, గూడెం కిషోర్, కాశమోని పృథ్వీరాజు పాల్గొన్నారు.


విద్యుదాఘాతానికి గురైన ఫక్రుద్దీన్‌ను స్కూటీపై తీసుకెళ్తున్న స్నేహితులు

ప్రాణం తీసిన క్రికెట్

- విద్యుత్ తీగలు తగిలి బాలుడు మృతి


ఫక్రుద్దీన్(ఫైల్)

అయిజ, జనవరి 7: క్రికెట్ ఆట ఓ బాలుడి ప్రాణం తీసింది. జోగుళాంబ గద్వాల జిల్లా అయిజలో ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని నర్సింహ కాలనీకి చెందిన సుభాను, సమీనా దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు బాబా ఫక్రుద్దీన్(13) పట్టణంలోని ఠాగూర్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. ఫక్రుద్దీన్ ఆదివారం సాయంత్రం స్నేహితులతో కలిసి ఇంటి ముందున్న వీధిలో క్రికెట్ ఆడుతున్నాడు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న నేస శీలప్పకు చెందిన దుకాణాల సముదాయం రెండో అంతస్తులో పడింది. బంతి కోసం ఫక్రుద్దీన్ రెండో అంతస్తుకు వెళ్లాడు. బాలును తీసుకుని కిందికి విసిరాడు. అలా విసురుతుండగా దుకాణాల పక్కనే పైన ఉన్న విద్యుత్ తీగలకు చేయి తగిలింది. దాంతో విద్యుదాఘాతానికి గురై, కిందపడ్డాడు. దాంతో స్నేహితులు ఫక్రుద్దీన్‌ను చేతులపై కిందకు తెచ్చి, ద్విచక్ర వాహనంపై ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడని అతని స్నేహితులు తెలిపారు.

కలగానే హ్యాండ్లూమ్ పార్కు

- జోగుళాంబ గద్వాల జిల్లాలో శిలాఫలకానికే పరిమితం
- వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం లేక నేతన్నల ఇక్కట్లు



గద్వాల జిల్లా కేంద్రంలో హ్యాండ్లూమ్ పార్కు కోసం కేటాయించిన స్థలం

రాజోలి, జనవరి 7: చేనేత కార్మికుల బతుకులు బాగుపడేందుకు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయతలపెట్టిన హ్యాండ్లూమ్ పార్కు హామీగానే మిగిలింది. దాంతో కార్మికులు నేసిన వస్త్రాలను విక్రయించుకునేందుకు మార్కెట్ సదుపాయం లేక నిలువునా మోసపోతున్నారు. నేత ఖర్చులూ రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో 3,000 చేనేత కుటుంబాల్లో 6,945 మందికిపైగా కార్మికులు ఈ రంగాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో 2,965 జియోట్యాగింగ్ కలిగిన మగ్గాలు ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. వృత్తిపై ఆధారపడ్డ కుటుంబాలు రోజంతా కష్టపడితేకాని డొక్కాడని పరిస్థితి లేదు. కార్మికులు ముడి సరుకుల కోసం వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, వారం రోజులు కష్టపడి, మహిళలకు నచ్చేలా రంగులు అద్ది పట్టు చీరలను తయారు చేస్తే.. వాటిని అమ్ముకునేందుకు మార్కెటింగ్ సౌకర్యం లేక నష్టపోతున్నారు. చాలిచాలని ధరలకు దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొంది. కొన్నిసార్లు పూట గడవకపోవడంతో పెట్టుబడి కంటే తక్కువ ధరకు అమ్ముకుంటున్నామని వాపోతున్నారు. ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో కూలీ గిట్టుబాటు కావడం లేదని అంటున్నారు. చేసిన అప్పులు తిరిగి చెల్లించలేక కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చేనేత మగ్గాల ఏర్పాటు, పట్టుచీరల తయారీ కోసం అవసరమయ్యే ముడి సరుకుల కొనుగోలు కోసం కార్మికులు బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు. అవి తిరిగి చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నారు. రుణాలు మాఫీ చేస్తామన్న గత ప్రభుత్వ హామీ నేటికీ అమలుకు నోచుకోలేదు.

12 ఏళ్లుగా ఎదురు చూపులు

చేనేత కార్మికుల అభివృద్ధి, వారు తయారు చేసిన గద్వాల పట్టు చీరల విక్రయాల కోసం 12 ఏళ్ల కిందట జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పూడూరు గ్రామం శివారులో హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటుకు భూమి కేటాయించారు. సర్వే నంబర్ 368/ఏ లో 47.25 ఎకరాల భూమిని అలాట్ చేశారు. కానీ ఇప్పటి వరకు అక్కడ ఎలాంటి పనులు చేపట్ట లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2018 ఆగస్టులో అప్పటి చేనేత, జౌళీశాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పార్కు నిర్మాణానికి శిలాఫలకం ప్రారంభించారు. నిర్మాణానికి రూ.14 కోట్లను కేటాయించారు. ఈ పార్కు ఏర్పాటైతే తాము తయారు చేసిన వస్త్రాల విక్రయానికి ఉపయోగకరంగా ఉంటుందని కార్మికులు భావించారు. కానీ ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదు. చేనేత అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రూ.1,200 బడ్జెట్ ప్రవేశ పెడుతున్నా నిధులన్నీ ఎటుపోతున్నాయోనని కార్మికులు అంటున్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా పార్కు ఏర్పాటు చేసి, తమను ఆదుకోవాలని కోరుతున్నారు.


మగ్గం నేస్తున్న మహిళ


హ్యాండ్లూమ్ పార్కు నిర్మాణానికి మాజీ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించిన శిలాఫలకం

అప్పుల పాలవుతున్న కార్మికులు



చేనేత కార్మికులు తయారు చేసిన పట్టు చీరల విక్రయాలకు ప్రభుత్వం మార్కెటింగ్ సదుపాయం కల్పించాలి. నేత వస్త్రాలకు మహారాష్ట్రలోని పూణెలో మంచి డిమాండ్ ఉంది. కొంత మంది మాస్టర్ వీవర్స్ నేరుగా పూణెకు వెళ్లి చీరలు అమ్ముకుని వస్తారు. చాలా మంది చిన్నపాటి మాస్టర్ వీవర్లు, నిరుపేద కార్మికులు అంతదూరం వెళ్లలేక చాలీచాలని ధరలకు చీరలు అమ్ముకుని, అప్పుల పాలవుతున్నారు. గద్వాల అంటే పట్టు చీరలకు మంచి పేరుంది. అందుకే గద్వాలలో హ్యాండ్లూమ్ పార్కు ఏర్పాటు చేసి, మార్కెటింగ్ సదుపాయం కల్పించాలి. అప్పుడే చేనేత కార్మిక కుటుంబాలు బాగుపడతాయి.

- దోత్రె నారాయణ, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



చేనేత కార్మికులు తయారు చేసిన చీరలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి. కార్మికులు ఎంతో కష్టపడి తయారు చేసిన పట్టు చీరలను అమ్ముకునేందుకు కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గద్వాల పట్టు చీరలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. సిరిసిల్ల జిల్లా తరహాలో కార్మికులు తయారు చేసిన పట్టు చీరలకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. కార్మికులను ఆదుకోవాలి.

- వంక మహేష్, మాస్టర్ వీవర్, రాజోలి

భావాలను ప్రకటించడమే ప్రజాస్వామ్యం

- ప్రొఫెసర్ హరగోపాల్


మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

గద్వాల టౌన్, జనవరి 7: క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించడం మాత్రమే కాకుండా.. ప్రజలు తమ భావాలను, అభిప్రాయాలను నిర్భయంగా, స్వేచ్ఛగా వెల్లడించడమే నిజమైన ప్రజాస్వామ్యమని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో 'ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే ఏంటి' అనే అంశంపై ఆదివారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ ప్రధానోపన్యాసం చేశారు. సమాజంలోని ప్రజలు ఎల్లకాలం అణచివేతను సహించరన్న వాస్తవాన్ని పాలకులు గుర్తించడం అనివార్యమన్నారు. ఎన్నికల్లో ప్రజామోదం పొందామన్న భరోసాతో ప్రజాస్వామ్యాన్ని వక్రీకరిస్తే ఫాసిజం విజృంభిస్తుందని, అది తిరుగుబాటుకు దారి తీస్తుందన్నది చరిత్ర నేర్పిన గుణపాఠమన్నారు. ప్రజల ఉద్యమాలను, సమస్యలను, బాధలను అర్థం చేసుకుంటూ, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ సృజనాత్మక పరిష్కారమార్గాలను పాలకులు అన్వేషించిన నాడే ప్రజాస్వామ్య పునరుద్ధరణ సాధ్యపడుతుందన్నారు. పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం.రాఘవాచారి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుగుతుందన్న పాలకులు నిర్బంధ చట్టాన్ని ఎత్తేయడం ద్వారా తమ నిబద్ధతను నిరూపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రైతులకు ఎలాంటి ఉపయోగంలేని చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను రద్దు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పోరాట సమితి నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్‌పాషా, కో కన్వీనర్ హనుమంతు, పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రావు పాల్గొన్నారు.

శిల్పాలకు ఆదరణ కరువు


- పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి


పోలెపల్లిలో విగ్రహాలను పరిశీలిస్తున్న శివనాగిరెడ్డి

జడ్చర్ల, జనవరి 7: శిథిల ఆలయాలు, శిల్ప కళాకండాలను కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. వారసత్వ స్థలాలు, కట్టడాలను కాపాడుకోవాలన్న అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలెపల్లి పరిసరాలలో పర్యటించారు. ఇక్కడి వెయ్యేళ్లనాటి శివాలయం, చెన్నకేశవాలయంలో నిలువెత్తు భైరవ, వీరగల్లు, కాకతీయుల కాలపు వినాయకుడు, కార్తికేయ, సప్తమాతల చెన్నకేశవ తదితర శిల్పాలు పరిశీలించారు. చరిత్ర కలిగిన విగ్రహాలు ఆదరణ లేకుండా పడిఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలెపల్లి చెన్నకేశవాలయం, త్రికూట ఆలయాల చుట్టూ కంప పెరిగిందని, ఆలయాలు శిథిలం అయ్యాయన్నారు. పోలెపల్లి గ్రామ చరిత్రకు అద్దం పడుతున్న ఈ వారసత్వ కట్టడాలను పదిలపరిచి, చారిత్రాత్మక శిల్పాలు, శాసనాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ వీఆర్‌వో బుచ్చన్న గౌడ్, వేయిగండ్ల ప్రణయ్ శిల్పి, స్థపతి భీమవరపు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.
మహబూబ్‌నగర్ : 9985411175, 9985403259
నాగర్‌కర్నూల్ : 9985410905
కల్వకుర్తి : 9985403252
వనపర్తి : 9985403242
గద్వాల : 9985403238
నారాయణపేట: 9985411463
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9985411365

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)
విశ్వనాథ్ - కూకట్‌పల్లి | కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
భ్రమరాంబ - కూకట్‌పల్లి | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ | మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ | మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోమ - మల్లాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్ - అత్తాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ | మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మీ అభిమాన థియేటర్లలో

చిన్నారి అనుమానాస్పద మృతి


బద్రినాథ్ (ఫైల్)

పెంట్లవెల్లి, జనవరి 7 : చిన్నారి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన హైదరాబాద్‌లోని ఉప్పుగూడలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం యంగంపల్లితండాకు చెందిన ముడావత్ అశోక్, భారతి దంపతులకు ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి కూతురు సోని, కుమారుడు బద్రీనాథ్‌లు ఉన్నారు. బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. గత కొన్ని రోజుల క్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడి ఇద్దరు విడిపోయారు. భార్య తన సోదరులతో కలిసి ఉప్పుగూడలో సోదరుల ఇంటికి సమీపంలోనే అద్దెకు ఉండేది. శనివారం సాయంత్రం కుమారుడు బద్రీనాథ్(3) స్పృహ తప్పి బాతురూమ్‌లో పడిపోయాడు. తల్లి గమనించి కుమారున్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా అక్కడే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యంగంపల్లితండాలో ఆదివారం దహన సంస్కారాలు నిర్వహించారు. కుమారుని మృతిపై అనుమానాస్పదంగా ఉందని పెంట్లవెల్లి పోలీస్‌స్టేషన్‌లో అశోక్ ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ బండారీ సురేష్ పేర్కొన్నారు.

తండ్రి మరణంతో తల్లడిల్లిన కూతురు

- అంత్యక్రియల్లో స్పృహ తప్పిన సునీత

- ఆసుపత్రికి తరలించేలోపే మృతి - కుటుంబంలో తీవ్ర విషాదం


దామోదర్ (ఫైల్)


సునీత(ఫైల్)

జడ్చర్ల, జనవరి 7 : తండ్రి అంటే ఆమెకు ప్రాణం.. చిన్నప్పటి నుంచి తండ్రి గారాబంలో పెరిగింది.. ఆయన మరణించడంతో తల్లిడిల్లింది. అంత్యక్రియల్లో పాల్గొన్న ఆమె ఉన్నట్టుండి స్పృహ తప్పి పడిపోయింది. ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే కన్ను మూసింది. ఈ విషాద సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరిగింది. పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన దామోదర్ (82) శనివారం మృతి చెందారు. ఆయన కుమార్తె సునీత (52) పట్టణంలోని సాయినగర్ కాలనీలో నివాసం ఉంటుంది. మక్తల్ మండలం రుద్రసముద్రం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తోంది. చిన్ననాటి నుంచి తండ్రి కూతుళ్ళు ఒకరంటే ఒకరికి ఎంతో ప్రేమ ఉండేది. ఈ క్రమంలో ఉన్నట్లుండి తండ్రి దూరం కావడం ఆమెను తీవ్రంగా బాధించింది. మరణ వార్త విన్నప్పటినుంచి కంటికిమింటికి ఏకధారగా రోదిస్తూనే ఉంది. ఈ క్రమంలో ఆదివారం తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న ఆమె ఉన్నట్లుండి కుప్పకూలిపోయింది. కుటుంబసభ్యులు ఆమె హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు చెప్పడంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగారు. ఒక చావు కోసం వచ్చిన బంధువులకు మరో మరణ వార్త ఎదురవడం అందరినీ కలిచివేసింది.

వెన్నచెర్ల ఉపాధ్యాయుడు రాజశేఖర్‌కు గోల్డ్ మెడల్



గోల్డ్‌మెడల్ అందుకుంటున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాజశేఖర్

పెద్దకొత్తపల్లి, జనవరి 7 : నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని వెన్నచెర్ల ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాజశేఖర్ భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ 2024 పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. నాల్గవ భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ గుజరాత్ రాష్ట్రంలో జూనగర్‌లోని డాక్టర్ హరిబాయి గోదాన్ క్యాంపస్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నాసా శాస్త్రవేత్త రుతుపారేక్ ఇస్రో శాస్త్రవేత్తలు హాజరయ్యారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శాస్త్రీయ దృక్పథం అవగాహన కల్పించడం కోసం దేశంలో దాదాపు 20రాష్ట్రాల్లో చురుకుగా పని చేస్తూ దేశ వ్యాప్తంగా అనేక సైన్స్ కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్‌ను నిర్వహించారు. నేషనల్ టీచర్స్ సైంటిస్టు కౌన్సిల్ రామాన్ సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్ శ్రీసర్దార్ పటేల్ ఎడ్యుకేషనల్ సర్చ్ ఇండియన్ ప్లామేరరీ సొసైటీ(ముంబయి), బాబానేషనల్ రీసెర్చ్ అకాడమీ, నేషనల్ చిల్డ్రన్స్ మ్యాథ్స్ అకాడమీ(ఇండియా) డాక్టర్ అబ్దుల్‌కలాం నేషనల్ కౌన్సిల్ ఆఫ్ యంగ్ సైంటిస్టు ఇండియా మొదలగు సంస్థలు కలిసి దేశ వ్యాప్తంగా విద్యార్థుల మధ్య సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. దీనిలో ఒక కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుల మధ్య వినూత్న బోధనోపకరణ పరికరాల పోటీ కూడా ఇన్నోవేటివ్ టీచింగ్ మెటీరియల్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల ఉపాధ్యాయులు పాల్గొనగా , తెలంగాణ రాష్ట్రం నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం వెన్నచెర్ల ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ పోటీలో మానవ మెదడు నిర్మాణాన్ని సులభంగా అర్థం చేసుకునే విధానంలో భాగంగా బైక్ హెల్మెట్‌ను ఉపయోగించి తయారు చేసిన బోధనోపకరణకుగాను అత్యున్నతమైన గోల్డ్‌మెడల్‌ను రామన్‌సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సీవీ.జోషి ఇస్రో శాస్త్రవేత్త దిలీప్‌దత్తు, ఆలిండియా మ్యాథ్స్ గురువుగా పిలువబడే బీఎస్.రావు, జూనగర్ మేయర్ గీతాబేన్ చేతుల మీదుగా రాజశేఖర్ అందుకున్నారు. రాజశేఖర్‌ను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, జిల్లా సైన్స్ అధికారి పి.కృష్ణారెడ్డి చరవాణి ద్వారా అభినందించారు.

మద్యం మహమ్మారిని తరిమికొట్టాలి

● లక్ష్మి వర్ధంతి సభలో డాక్టర్ నళిని

గద్వాల టౌన్, జనవరి 7 : కుటుంబాలను, వ్యక్తి ఆరోగ్యాన్ని చిన్నాభిన్నం చేసే మద్యం మహమ్మారిని తరిమి కొట్టేందుకు మహిళలంగా సిద్ధపడాలని స్థానిక జనని నర్సింగ్ హోం వైద్యురాలు డాక్టర్ నళిని సూచించారు. చైతన్య మహిళా సంఘం దివంగత నాయకురాలు లక్ష్మి 19వ వర్ధంతిని ఆదివారం పట్టణంలో టీఎన్జీవో భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు సృజన, వనమాల, జ్యోతి, జయమ్మలు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేసి అమరురాలైన లక్ష్మి స్ఫూర్తితో మద్యపానానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలన్నారు. మద్యం వ్యసనం వల్లే నేరాల సంఖ్య పెరిగిపోతున్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. ఈ ఏడాది కొత్త సంవత్సరం వేడుకల్లో ప్రభుత్వానికి మద్యం ద్వారా రూ.400కోట్ల ఆదాయం రావడం ఏమాత్రం సంతోషకరం కాదని, అది ముమ్మాటికీ అక్రమ ఆదాయమేనన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. సమావేశంలో వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

'ఆర్యవైశ్యులు ఏకతాటిపైకి రావాలి'

అయిజ, జనవరి 7: ఆర్యవైశ్యులు ఏకతాటిపైకి రావాలని ఆర్యవైశ్య సంఘం గద్వాల జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి బాలస్వామి అన్నారు. ఆదివారం అయిజ మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. విద్య, వైద్యం, రాజకీయ, ఉద్యోగ రంగాలలో రాణించాలంటే ఐకమత్యంతో ముందడుగు వేయాలని తెలిపారు. సమావేశంలో గద్వాల పట్టణ అధ్యక్షుడు రాము, రమేష్‌శెట్టి, సంతోష్, బాబేష్‌శెట్టి, సత్యనారాయణ, సుధాకర్‌శెట్టి, ఆంజనేయులుశెట్టి, తిరుమలేష్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ చోరీ

గద్వాల క్రైం, జనవరి 7 : తాళం వేసిన ఇళ్లనే దొంగలు టార్గెట్ చేసుకొని చోరీలు చేస్తున్నారు. అయితే ఇంటిలో ఎలాంటి నగదు, నగలు లభ్యం కాకపోవడంతో దొంగలు సెల్‌ఫోన్ ఎత్తికెళ్లిన సంఘటన ఆదివారం గద్వాల చోటు చేసుకొంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ శ్రీకాంత్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గద్వాల పట్టణంలోని భీంనగర్ కాలనీలో నివాసం ఉంటున్న వ్యాపారి తిప్పయ్య శెట్టి కుటుంబంతో సహా శనివారం నారాయణపేటకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి వెనుక వైపు ఉన్న డోర్ తాళాలు పగలకొట్టి ఇంటిలోకి ప్రవేశించారు. ఇంటిలోని బీరువాలో వెతికారు. కానీ, ఎలాంటి నగదు, నగలు కనిపించకపోవడంతో అక్కడే ఉన్న ఒక సెల్ ఫోన్ ఎత్తికెళ్లారు. ఆదివారం ఇంటికి వచ్చిన తిప్పయ్యశెట్టి ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

గండీడ్, జనవరి 7 : విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... గండీడ్ గ్రామానికి చెందిన హస్నాబాద్ వెంకటయ్య అనే రైతు తమ పొలం దగ్గర సాయంత్రం 5.30 గంటలకు ఆవు మేత మేసే సమయంలో ట్రాన్స్‌ఫారం దిమ్మె కిందకు ఉండడంతో విద్యుత్ తీగలు తగిలి ఆవు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఆవు విలువ సుమారు రూ.80 వేల నష్టం వాటిల్లిందని, ఆర్థిక సాయం అందించాలని రైతు కోరారు.

గంగారం ఫారెస్ట్‌లో హైనా కలకలం



గొర్రైను ఎత్తుకొని ఆడవిలోకి పోయిన దారిని ఫారెస్ట్ అధికారులకు చూపుతున్న తండావాసులు

బిజినేపల్లి, జనవరి 7 : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం గంగారం ఫారెస్ట్ సమీపంలోని మీట్యాతండా పరిసరాల్లో హైనా గొర్రైను ఎత్తుకెళ్లిందని ఆలస్యంగా తెలియడంతో ఆదివారం గిరిజనులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం సాయంత్రం ఫారెస్ట్ సమీపంలోని వ్యవసాయ పొలాల పక్కనే ఉన్న అడవిలో గడ్డి మేస్తుండగా గొర్రైపై దాడి చేసి ఎత్తుకెళ్లిందని ప్రత్యేక్షం గా చూసిన కొందరు గిరిజనులు ఎంపీటీసీ సభ్యుడు శ్రీశైలం నాయక్ తెలి పారు. వెంటనే ఫారెస్ట్ సెక్షన్ అధికారి చంటికి సమాచారం ఇచ్చారు. విష యం తెలుసుకున్న ఆయన గంగారం బీట్ ఆఫీసర్ మోహన్, ఫారెస్టు అధి కారులుతో కలిసి గొర్రైను ఎత్తుకపోయిన ప్రదేశాన్ని పరిశీలించి ఆడవిలోకి వెళ్లిన దారివైపు గాలించారు. ప్రత్యేక్షంగా చూసిన గిరిజనులను జంతువుల ఫొటోలను చూపగా హైనాగా గుర్తించినట్లు ఫారెస్ట్ సెక్షన్ అధికారి చంటి పేర్కొన్నారు. హైనాను పట్టుకునేందుకు బోన్లు ఏర్పాటు చే స్తామని, అటవీ చుట్టుపక్కల ఉండే తండాల ప్రజలు పశువులను మేతకు అడవిలోకి తీసుకెళ్లవద్దని, అలాగే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫారెస్టు అధికారులు హైనాను పట్టుకొని బంధించాలని గిరిజనులు కోరారు.

ఆదిశిలా క్షేత్రంలో ఏడీ పూజలు

మల్దకల్, జనవరి 7: ఆదిశిలా క్షేత్రమైన స్వయంభూ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సమాచార శాఖ సహాయ సంచాలకులు (ఏడీ) వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆదివారం మల్దకల్‌కు చేరుకున్న వారికి ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు అధికారికి స్వామి వారి శాలువాతో సత్కరించి మెమోంటోను అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు మధుసూధనాచారి, చంద్రశేఖర్‌రావు, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.



ఆదిశిలా క్షేత్రంలో వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఉప్పునుంతల, జనవరి 7: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని తాడూరు గ్రామంలో చోటు చేసుకొంది. ఎస్సై గురుస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. తాడూరు గ్రామానికి చెందిన పంగ మొగులాల్(30) గత సంవత్సరం డిసెంబర్ 31 రోజు రాత్రి అదే గ్రామానికి చెందిన పంగ సతీష్ ద్విచక్ర వాహనంపై హాజీపూర్‌కు పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా ఘనికుంట సమీపంలో బైకు అదుపు తప్పి బోల్తా పడింది. మొగులాల్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే కుటుంబ సభ్యులు అచ్చంపేటకు తరలించి అక్కడి నుంచి వెల్దండ సమీపంలోని యొన్నం ఆసుపత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.











వెల్‌నెస్ సెంటర్‌లో ఇష్టారాజ్యం

- రెండు నెలలుగా ఇద్దరు డీఈవోలు విధులకు డుమ్మా
- తప్పుడు ఫిట్‌నెస్‌తో మెడికల్ సర్టిఫికెట్ సమర్పించిన ఓ ఉద్యోగి
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం
- గాడితప్పిన హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం), జనవరి 6 : జిల్లా కేంద్రంలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో ఇష్టారాజ్యం కొనసాగుతోంది. ఎలాంటి సమాచారం లేకుండా ఇద్దరు ఉద్యోగులు విధులకు గైర్హాజరయ్యారు. అందులో ఒకరు తప్పుడు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు సమర్పించి సెలవులు మంజూరు చేయించుకోగా, మరొకరు ఫోన్ చేసినా స్పందించకపోవడం గమనార్హం. రెండు నెలలు ఇద్దరు ఉద్యోగులు లేకపోయినా, రోగులకు ఇబ్బందులు కలుగుతున్నా, వ్యవహారాలు బయటకు రానివ్వకుండా సెంటర్ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆ ఉద్యోగులు మళ్లీ ఉద్యోగంలో చేరేందుకు ప్రజాప్రతినిధుల సిఫారసులు తీసుకొస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన పాలన వ్యవస్థ గాడితప్పుతోంది.

జిల్లా కేంద్రంలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో 2022 అక్టోబరు 25న ఇద్దరు డీఈవో (డాటా ఎంట్రీ ఆపరేటర్లు) ఓ ప్రజాప్రతినిధి సిఫా రసుతో ఉద్యోగంలో చేరారు. అ ప్పటి నుంచి వారిద్దరు ఆడిందే ఆటగా సాగింది. ప్రజాప్రతినిధి మనుషులమం టూ బెదిరింపులకు పాల్పడేవారు. అందులో ఒక ఉద్యోగి 2023 నవంబరు 1 నుం చి, మరో ఉద్యోగి డిసెంబరు 1 నుంచి విధులకు రావడం లేదు. వెల్‌నెస్ సెంటర్ ఇన్‌చార్జికి కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఇటీవల శాసనసభ ఎన్నికలు రాడడంతో సెలవులపై వెళ్లిన ఆ ఇద్దరు ప్రజాప్రతినిధి తరఫున ప్రచారం చేసినట్లు సమాచారం. అందులో పనిచేసే ఓ డీఈవో నడుం నొప్పి అని 2023 నవంబరు 4 నుంచి 2023 డిసెంబరు 4 వరకు మెడికల్ సర్టిఫికెట్ తీసుకున్నాడు. అది కూడా వెల్‌నెస్ సెంటర్‌లో పనిచేసే ఆర్థోపెడిక్ డాక్టర్‌తో ప్రైవేటు ప్రాక్టిసింగ్ చేసే ఆసుపత్రి లేటర్ ప్యాడ్‌పై రాసి ఉన్న సర్టిఫికెట్. అంతేకాకుండా డిసెంబరు 5 నుంచి 2024 జనవరి 20 వరకు కడుపు నొప్పి అని జనరల్ ఆసుపత్రి ఆర్ఎంవో ద్వారా మరో మెడికల్ సర్టిఫికెట్ తీసుకున్నారు. వాస్తవానికి ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి 15 రోజుల కంటే ఎక్కువ జనరల్ ఆసుపత్రిలో మెడికల్ సర్టిఫికెట్ ఇవ్వరు. కానీ, ఎలా ఇచ్చారో ఆసుపత్రి అధికారులే చెప్పాలి. అలాంటి సర్టిఫికెట్లను వెల్‌నెస్ సెంటర్ అధికారులు కూడా ఎలా స్వీకరించి సెలవుకు అనుమతి ఇచ్చారో తెలియడం లేదు.



ప్రైవేటు ఆసుపత్రి పేరుతో తీసుకున్న మెడికల్ సర్టిఫికెట్



హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్

ఫోన్ చేసినా స్పందించని ఉద్యోగి

వెల్‌నెస్ సెంటర్‌లో పనిచేసే మరో డీఈవో కనీసం ఎలాంటి సమాచారం లేకుండానే డిసెంబరు 2023 నుంచి ఇప్పటి వరకు సెలవులపై ఉన్నారు. వెల్‌నెస్ సెంటర్ ఇన్‌చార్జి మాత్రం ప్రతీ రోజు ఫోన్ చేస్తున్నా కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయని పరిస్థితి ఉంది. ఈ వ్యవహారాలన్నింటిని రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం లేదు. ఇద్దరు ఉద్యోగులు రెండు నెలలుగా విధులకు రాకున్నా రాష్ట్ర స్థాయి అధికారులకు సమాచారం చెప్పకపోవడం విశేషం. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వెల్‌నెస్ సెంటర్ గాడితప్పుతోంది.

విచారణ చేసి చర్యలు తీసుకుంటాం

ఆ ఇద్దరు ఉద్యోగుల సెలవుల వ్యవహారం, తప్పుడు మెడికల్ సర్టిఫికెట్ల విషయం నా దృష్టికి రాలేదు. దీనిపై విచారణ చేయిస్తాం. తమ విచారణలో తప్పులు అని తేలితే వారిని ఉద్యోగంలో నుంచి తొలగిస్తాం. అంతేకాకుండా వెల్‌నెస్ సెంటర్‌లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటాం. ఇకపై గట్టి పర్యవేక్షణ పెడతాం.

- నరేందర్, వెల్‌నెస్ సెంటర్, రాష్ట్ర కార్యనిర్వాహణ అధికారి

ఆరోగ్యశ్రీ ద్వారా డబ్బులు వచ్చాయని మోసం

మహమ్మదాబాద్, జనవరి 7 : ఆరోగ్యశ్రీ కార్యాలయం నుంచి మాట్లాడుతున్నామని, నీకు రూ.45వేలు డబ్బులు వచ్చాయి ఫోన్‌పే ఓపెన్ చేయండని చెప్పి డబ్బులు కట్ చేసిన ఘటన చోటు చేసుకుందని ఎస్ఐ సురేష్ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గేట్‌లో నివాసం ఉంటున్న రిటైర్డ్ టీచర్ మాలెల అంజిలయ్యకు ఈ నెల 5న ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి ఆరోగ్యశ్రీ నుంచి మాట్లాడుతున్నామని, నీ అకౌంట్‌లో రూ.45 వేలు వచ్చి జమ అయ్యాయని, ఫోన్‌పే ద్వారా లింక్ ఓపెన్ చేసి చూసుకోండి అని చెప్పడంతో సదరు వ్యక్తి ఫోన్‌లో చెప్పిన విధంగా చేశాడు. ఫోన్ ఎలక్ట్రికటోల్ కనెక్షన్ ద్వారా మొదట రూ.45వేలు, తర్వాత రూ. ఒక వెయ్యి తన అకౌంట్ నుంచి కట్ అయినట్లు ఫిర్యాదు చేశాడని, దీనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ

గద్వాల క్రైం, జనవరి 7 : సైబర్ నేరగాళ్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు అభయహస్తం దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్ చేసి మీకు ఇంటి స్థలం, రేషన్ కార్డు, పింఛన్ మం జూరు అయ్యిందని, మీ సెల్‌కు ఒక ఓటీపీ వస్తుందని, ఆ నంబరు చెప్పాలని ఫోన్ చేసి అడుతున్నారని, అలాంటి వారి మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. మీకు ఎవరైనా ఫోన్‌లు చేసి ఓటీపీ అడిగినా, డబ్బులు అడిగినా ఇవ్వకూడదన్నారు. దరఖాస్తులపై ఎలాంటి సమాచారం కావాలన్నా సంబంధిత మునిపిల్ అధికారులకు, రెవెన్యూ అధికారుల ద్వారా తెలుసుకోవలన్నారు. అలాగే ఎవరైనా మీకు ఫోన్ చేసి డబ్బులు అడిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ఫోన్‌లో ఎలాంటి లింక్‌లు ఓపెన్ చేయరాదన్నారు. ఎలాంటి అనుమానం ఉన్నా వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేయాలన్నారు. సైబర్ నేరగాళ్ల బారిలో పడకుండా ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు.

భర్త కొట్టాడని భార్య ఫిర్యాదు

మహమ్మదాబాద్, జనవరి 7 : భర్త కొట్టడం వల్ల తనకు తీవ్ర గాయాలయ్యాయని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి... గ్రామంలో ఈసరి రాములు, రాములమ్మ భార్యాభర్తలు. తాగుడుకు బానిసైన రాములు తరచూ భార్యను కొడుతుండేవాడు. ఆదివారం భార్యను కొట్టడంతో ఆమె పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెడతానంటూ ఊర్లోకి వెళ్తుండగా వెనకాల వచ్చిన రాములు రోడ్డుపై బలంగా కొట్టడంతో పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి తగిలి తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసిందని ఎస్ఐ తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శిథిలావస్థకు చేరింది..

కూలేందుకు సిద్ధమైంది

- జూపల్లిలో వాటర్‌ట్యాంకు దుస్థితి
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో గ్రామస్థులు

చారకొండ, జనవరి 7 : మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో కల్వకుర్తి-చారకొండ జాతీయ ప్రధాన రహదారి పక్కన తాగునీటి వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. వాటర్ ట్యాంకు ఇళ్ల మధ్య ఉండడంతో పెనుప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు సైతం వాటర్ ట్యాంకును డిస్మెంటల్ చేసి అదే స్థానంలో నూతన ట్యాంకును నిర్మించి తాగునీటిని అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్న వాటర్ ట్యాంకు

పెచ్చులూడి లీకేజీ అవుతున్న వాటర్ ట్యాంకు

మండలంలోని జూపల్లిలో సూమారు 5వేల మందికి పైగా జనాబా కలిగి ఉన్నారు. గ్రామంలో ప్రజలకు తాగునీటి అవసరాల కోసం దాదాపు 36 ఏళ్ల క్రితం వాటర్ ట్యాంకును నిర్మించారు. ప్రస్తుతం వాటర్ ట్యాంకు పూర్తిగా శిథిలమైంది. వాటర్‌ట్యాంకు అడుగుబాగం, పిల్లర్లు సిమెంట్ పెచ్చులూడి పడుతున్నాయి. అందులోంచి ఇనుప చువ్వలు తుప్పు పడుతున్నాయి. శిథిలావస్థకు చేరిన ట్యాంకు నుంచి నీరు కారుతుంది. వాటర్ ట్యాంకులోకి మిషన్ భగీరథ నీళ్ల నిల్వ చేసి గ్రామస్థులకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. వాటర్ ట్యాంకు ఎక్కి శుభ్రం చేయాలంటే గ్రామపంచాతీ సిబ్బంది జంకుతున్నారు. అయినా తప్పని పరిస్థితిలో ట్యాంకు ఎక్కి శుభ్రం చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటర్ ట్యాంకును డిస్మెంటల్ చేసి అదే స్థానంలో నూతన ట్యాంకును నిర్మించి తాగునీటిని సరఫరా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



సిమెంట్ పెచ్చులూడి తుప్పు పట్టిన సీకులు, బయటకు తేలిన వాటర్ ట్యాంకు పిల్లర్

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరి నీళ్లు జాలు వారుతుండడం నిజమే. ట్యాంకు గురించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇది వరకే మిషన్ భగీరథ డీఈ వ చ్చి ట్యాంకు పరిశీలించారు. ఇప్పటివరకు ఎలాంటి నిదులు మంజూరు కాలేదు. నిధులు మంజూరు కాగానే ట్యాంకును డిస్మెంటల్ చేసి నూతన ట్యాంకును నిర్మిస్తాం.

- బి. మల్లేష్, పంచాయతీ కార్యదర్శి, జూపల్లి

వాటర్ ట్యాంకును పట్టించుకోవడం లేదు



కల్వకుర్తి- చారకొండ ప్రధాన రహదారి పక్కన ఉన్న వాటర్ ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. బతుకు దెరువు కోసం చిరు వ్యాపారులు ట్యాంకు పక్కన డబ్బాలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. ట్యాంకు కూలిపోతే భారీ నష్టం జరుగుతుంది. ప్రమాదం జరుగకముందే అధికారులు స్పందించాలి.

- సిరాజ్, జూపల్లి

అధికారులు చొరవ చూపాలి



ప్రధాన రహదారి పక్కన ఉన్న వాటర్ ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరి ఇనుప చువ్వలు తేలాయి. ప్రమాదభరితంగా మారిన వాటర్ ట్యాంకు 36 ఏళ్ల క్రితం గ్రామస్థులకు తాగునీటి కోసం నిర్మించారు. వాటర్ ట్యాంకుకు మరమ్మతులు సరిగా లేకపోవడం వలన ట్యాంకు నుంచి మంచినీరు జాలు వారుతుంది. ట్యాంకు పిల్లర్లు సిమెంట్ పెచ్చులూడి సీకులు తేలుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన ట్యాంకును డిస్మెంటల్ చేసి అదే స్థానంలో నూతన ట్యాంకును నిర్మించి తాగునీరు సరఫరా చేయాలి.

- రామస్వామి, జూపల్లి

భక్తిశ్రద్ధలతో లక్ష తులసి అర్చన



వట్టెం వెంకన్న ఆలయంలో లక్ష తులసి అర్చనలో పాల్గొన్న మహిళలు

బిజినేపల్లి, జనవరి 7 : మండలంలోని వట్టెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర మార్గశిర బహుళ ఏకాదశిని పురస్కరించుకొని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళ శాసన ములతో ఆదివారం లక్ష తులసి అర్చన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి ప్రతాప్ రెడ్డి తెలిపారు. లక్ష తులసి అర్చన మహోత్సవాన్ని హైదరాబాద్‌కు చెందిన పీవీ శేషారెడ్డి, కళ దంపతులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఉచిత అన్నదాన వితరణ చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనాథచార్యులు, వాస ఈశ్వరయ్య, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ప్రజాపాలన

నాగర్‌కర్నూల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6వరకు ప్రజాపాలన కొనసాగిందని తెలిపారు. జిల్లాలోని 20 మండలాల్లో 461గ్రామాల్లో ప్రజాపాలన కొనసాగిందని తెలిపారు. 86 మునిసిపాలిటీ వార్డుల్లో కూడా ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. లక్షా 95వేల 235దరఖాస్తులను చేసుకోవడం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీల పథకాల కోసం ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని చెప్పారు. ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం పథకాలకు అర్హులైన లబ్ధిదారులు భారీ సంఖ్యలో దరఖాస్తులను అధికారుల పర్యవేక్షణలో పరిశీలించనున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.

అపూర్వం.. ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

వంగూరు, జనవరి 7: మండల కేంద్రమైన వంగూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1998-1999 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండలంలోని వంగూరు గేట్‌వద్ద వైవీ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకే వేదికపై అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి గురువులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులు సర్దార్, మనోహర్, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, చంద్రారెడ్డి, శంకర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆహ్వాన పత్రిక అందజేత



ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి దంపతులకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

తిమ్మాజిపేట, జనవరి 7 : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డిలకు హైదరాబాద్‌లోని నివాసంలో ఆదివారం నరసింహుడి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. తిమ్మాజిపేట మండల పరిధిలోని అప్పాజీపల్లి శివారులో నరసన్నగుట్టపై స్వయంభూగా వెలసిన లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 13 నుంచి మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవంలో పాల్గొంటామని స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు చిలుక భాస్కర్‌రెడ్డి, చిలుక సురేందర్‌రెడ్డి, చిలుక రామచంద్రారెడ్డి, చిలుక ఎల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాంరెడ్డిలు ఉన్నారు.

ఆశ్రమ చిన్నారులకు దుప్పట్లు పంపిణీ



చిన్నారులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

కందనూలు, జనవరి 7 : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జ్ఞానేశ్వర వాత్సల్య మందిరంలో ఆశ్రమ చిన్నారులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీ సి.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ జ్ఞానేశ్వర వాత్సల్య మందిర ఆశ్రమ పరిధిలోని బాలబాలికల ఆశ్రమ చిన్నారులకు రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. చిన్నారులకు చదువుకు అవసరమైన పుస్తకాలు, నోటు బుక్స్ లాంటివి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ సి.రమేష్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు ఎలాంటి అవసరమైనా రెడ్‌క్రాస్ ఎప్పుడు ముందు ఉంటుందని ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు. చిన్నారులు మరింత బాధ్యతతో ఇష్టపడి చదవాలని, సేవ చేసే ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ట్రెజరర్ రాధాకృష్ణ, యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, రెడ్‌క్రాస్ సభ్యులు రాజావర్ధన్‌రెడ్డి, కృష్ణారావు, శేఖర్, ఆశ్రమ నిర్వాహకులు ఆకారపు విశ్వనాథం, ఇందుమతి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడు ఠాణాలో..



పోలీస్‌స్టేషన్‌లో ఉన్న తప్పిపోయిన బాలుడు

కల్వకుర్తి, జనవరి 7 : తప్పిపోయిన ఐదేళ్ల బాలుడు పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు కల్వకుర్తి ఎస్‌ఐ ఎ.రమేష్ కథనం ప్రకారం.. పట్టణంలోని విద్యానగర్‌లో సరిగ్గా మాటలు రాని ఓ బాలుడు తిరుగుతూ ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే 100కు డయల్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు బాలుడిని పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. బాలుని ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 8712657752ను సంప్రదించాలని ఎస్‌ఐ రమేష్ కోరారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సారగట్ల మైసమ్మ దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

చారకొండ, జనవరి 7: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని తుర్కపల్లిలో కొలువు దీరిన సారగట్ల మైసమ్మ ఆలయాన్ని జిల్లా వైస్‌చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేయడం జరిగిందని, మిగతా గ్యారెంటీలను కూడా అమలు చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తానని అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జడ్పీ వైస్‌చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మొదటి సారిగా సారగట్ల మైసమ్మను దర్శించుకొని పూజలు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం కొలువుదీరి నేటికి 30 రోజులు కావస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేస్తామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి ఆమడ దూరంలో పరిపాలన చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సెవకుడిల పనిచేస్తామని అన్నారు. అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బాల్‌రాంగౌడ్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుంగ మోపతయ్య, ఎంపీటీసీ సభ్యుడు గ్యార లక్ష్మణ్, సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, జిల్లా నాయకుడు జూపల్లి వెంకటయ్య యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు పానుగంటి అంజయ్య, అనిశెట్టి నాగేంద్ర, మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్‌గౌడ్, జేసీబీ వెంకటయ్యగౌడ్, శ్రీపతిరావు, జైపాల్, సాంబయ్య గౌడ్, భీముడునాయక్, కేశమోని శంకర్‌గౌడ్, సందీప్ రెడ్డి, కుకుడాల శ్రీను, బాల్‌రాజు, లక్ష్మయ్యగౌడ్, సహదేవ్, బొడ్డు దశరథం, పబ్బు రఘుగౌడ్, మహేష్‌గౌడ్, గుండె శివగౌడ్, గుండె కొండలయ్యగౌడ్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో క్రీడలకు ప్రాధాన్యం ఇస్తాం

అచ్చంపేటటౌన్: నియోజకవర్గంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ సేడియం చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్టేడియంలో ఉన్నటువంటి పరిసరాలను, సౌకర్యాలను తెలుసుకున్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి సీవీకే ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ కోసం స్టేడియంలో పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలవైపు మొగ్గు చూపాలని, వారికి అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామన్నారు. నల్లమల ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో క్రీడాకారులున్నారు. రాబోవు రోజుల్లో మరింత యువతీ యువకులను గుర్తించి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా మైనార్టీ ముస్లిం సోదరులు అంబేడ్కర్ ప్రజాభవన్‌లో ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు.

దరఖాస్తుల నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు



దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు

తిమ్మాజిపేట, జనవరి 7: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తంలోని గ్యారెంటీ పథకాలలో లబ్ధి పొందడానికి ప్రజలు చేసుకున్న దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి గోవిందరాజులు సూచించారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల నమోదు ప్రక్రియను ఆదివారం ఆయన పరిశీలించారు. గత నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో కొనసాగిన ప్రజాపాలనలో అభయహస్తంలోని గ్యారెంటీ పథకాలకు సంబంధించి 12 వేల 307దరఖాస్తులు చేసుకోగా ఇతర పథకాలకుగాను 3758మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఎంపీడీవో కరుణశ్రీ తెలిపారు. ఉపాధి హామీ ఎమ్మార్సీ ఎంపీడీవో కార్యాలయాల్లో నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ప్రభుత్వ సూచనల మేరకు త్వరగా పూర్తి చేస్తామన్నారు.

12న అభినందన సభ

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాలనరసింహ



జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎం.బాలనరసింహ

కందనూలు, జనవరి 7 :భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 12న శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు, నాగర్‌కర్నూల్ జిల్లా మంత్రి, ముగ్గురు శాసనసభ్యులకు అభినందన సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాలనరసింహ తెలిపారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాలనరసింహ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో రాచరిక పోకడతో నిరంకుశ అహంకారంతో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న కేసీఆర్‌ను గద్దెదించడానికి రాష్ట్రంలో సీపీఐ కాంగ్రెస్ పార్టీలో ఎన్నికల అవగాహన కుదుర్చుకొని కేసీఆర్‌ను గద్దెదించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో విజయం సాధించిన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ, ఎంజీకేఎల్ఐ పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ నెల 12న ఉదయం 11గంటలకు సాయిగార్డెన్‌లో అభినందన సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభలో కొత్తగూడెం శాసనసభ్యుడు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణరెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుల వి.వెంకటయ్య, టి.నరసింహ, ఈర్లచంద్రమౌళి, ఆర్.ఇందిరమ్మ, ఫయాజ్, మండల కార్యదర్శులు కృష్ణాజీ, వెంకటయ్య, ఖుతుబుద్దీన్, తుమ్మల శివుడు, టి.కిరణ్, వి.రవీందర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, పాల్గొన్న ముస్లింలు

కందనూలు, జనవరి 7 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డిలు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జేఎస్ గార్డెన్‌లో ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిలను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముస్లింల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రణాళిక రూపొందించి చర్యలు తీసుకోనున్నట్లు వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండ్‌ను వారు ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.షర్ఫుద్దీన్, కార్యదర్శి షబ్బీర్‌అహ్మద్, సెక్రటరీ షేక్ కరీముల్లా, కార్యవర్గ సభ్యులు మహబూబ్‌అలీ, ఎండి.ఖాజా, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన కిరాణ వర్తక కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వర్తక సంఘం కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. వర్తక సంఘం సభ్యులు విశ్వనాథం, సుదర్శన్, కిరణ్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు దొడ్ల ఈశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు జక్కారాజ్ కుమార్, తీగల సునేంద్ర, కావలి శ్రీనివాసులు, ఎండి.ని జాం తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయి

క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో జేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌రఘునాథ్‌లు పాల్గొని కొద్దిసేపు ఎమ్మెల్యే బ్యాటింగ్ చేయగా ఎస్పీ బౌలింగ్ చేశారు. ఈ సందర్భంగా గెలుపోటములు సహజమేనని క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు.

ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటా..

తిమ్మాజిపేట: తాను ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటానని ఎమ్మెల్యే కాక ముందు ఎలా ఉన్నానో ప్రస్తుతం అలానే ఉంటానని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి వెళ్తున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఆదివారం కాసేపు ఆగారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగారు. జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి చెవ్వ మాధవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉస్మాన్‌రవూఫ్, లక్ష్మీనారాయణ, దేవస్వామి, లక్ష్మయ్య, శ్రీశైలం, సహదేవ్, వరుణ్‌కుమార్, మల్లేష్ ముదిరాజ్, అనంతాచారి తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మకు ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు

పెద్దకొత్తపల్లి, జనవరి 7 : భక్తుల కొంగుబంగారంగా వెలసిన నాయినోనిపల్లి మైసమ్మ దేవతకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయినోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ దేవతను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ సిబ్బంది, మైసమ్మ ధర్మకర్తలు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పర్చాలి



మాట్లాడుతున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.సాగర్

కల్వకుర్తి, జనవరి 7 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలుపర్చాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.సాగర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక బాల్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి పి.సాగర్, బాల్‌రెడ్డిలు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు భూమాత పథకం, కౌలు రైతుల రికార్డు, పంటల బీమా, సాగునీటి పథకాలు, కల్తీ విత్తనాలను అరికట్టడం, రాష్ట్ర వ్యవసాయ ప్రణాళికను రూపొందించడం, పంటలకు మద్దతు ధరలు, రైతు భరోసా లాంటి పథకాలను అమలుపర్చాలని వారు సూచించారు.

ఆటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులకు హక్కు పత్రాలు ఇవ్వాలని పి.సాగర్, బాల్‌రెడ్డిలు కోరారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి బాలపీరు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.మాలిక్, శివశంకర్, రమేష్, నాగరాజు, తిరుపతిరెడ్డి, రేణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన రెడ్లకు అండగా నిలవాలి

- రెడ్డిసంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి



రెడ్డిసంఘం నాయకులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, జనవరి 7 : ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాలకు ప్రతిఒక్కరు అండగా నిలవాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆదివారం మండల పరిధిలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో రెడ్డిసేవాసమితి నియోజకవర్గస్థాయి నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పసుల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో రెడ్డిసేవా సమితి సేవలు ప్రశంసనీయమైనవని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రతీ ఒక్కరు చేయూతనందించాలని సూచించారు. తాముచేసే మంచి కార్యక్రమాలు, గౌరవించే విధానంతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాలలో ప్రతీ ఒక్కరు రాణించాలని అన్నారు. రెడ్డిసంఘం చేపట్టే కార్యక్రమాలలో తనవంతు సహకారం ఉంటుందని, ప్రభుత్వం ద్వారా అందివచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణరెడ్డి సూచించారు. అధ్యక్షుడు పసుల శేఖర్‌రెడ్డి, వంగూరు జడ్పీటీసీ సభ్యుడు కేవీఎన్‌రెడ్డి, సర్పంచ్ భూపతిరెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, గోలికృష్ణారెడ్డి, అరవింద్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పావని, భారతి, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్వకుర్తి, జనవరి 7: కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా చేపట్టనున్నట్లు తహసీల్దార్ ఇబ్రహీం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరైన లబ్ధిదారులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఇబ్రహీం కోరారు.

చత్తీస్‌ఘఢ్ స్పీకర్‌ను కలిసిన మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



చత్తీస్‌ఘఢ్ మాజీ ముఖ్యమంత్రి, స్పీకర్ రామన్‌సింగ్‌ను కలిసిన మునిసిపల్ చైర్మన్ సత్యం

కల్వకుర్తి, జనవరి 7 : చత్తీస్‌ఘఢ్ మాజీ ముఖ్యమంత్రి, స్పీకర్ రామన్‌సింగ్‌ను కల్వకుర్తి మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆదివారం కలిశారు. చత్తీస్‌ఘఢ్‌లోని రాజ్‌నందన్ గావ్‌లో ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అండర్-14 బాలుర బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ జరిగింది. పోటీల్లో మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కుమారుడు ఎడ్మ రాంచంద్రారెడ్డి తెలంగాణ జట్టుకు ప్రాతినిథ్యం వహించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన కార్యక్రమంలో చత్తీస్‌ఘఢ్ స్పీకర్ రామన్‌సింగ్‌ను, రాజ్‌నందన్‌గావ్ మునిసిపల్ చైర్మన్ ప్రకాశ్ యాదవ్‌ను చైర్మన్ సత్యం కలిశారు.

ప్రైవేటు ఉపాధ్యాయుల హక్కుల సాధనకై ప్రతీ ఒక్కరు కృషి చేయాలి



సమావేశంలో పాల్గొన్న టీపీటీఎఫ్ నాయకులు

అచ్చంపేటటౌన్, జనవరి 7: ప్రైవేటు ఉపాధ్యాయుల హక్కుల సాధనకై ప్రతీ ఒక్కరు కృషి చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి అన్నారు. ఆదివారం పట్టణంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రాముఖ్యమైనదన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుడు రేణయ్య, ఉపాధ్యక్షులుగా రాజు, నరసింహ, ట్రెజరీగా శ్రీను, కార్యదర్శిగా కురుమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా నాయకులు ఉషన్న, అజహర్, కుమార్, రమేష్ కుమార్, భాస్కర్, వెంకటయ్య, రవీందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



మృతి చెందిన గేదె

కల్వకుర్తి, జనవరి 7 : విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం ప్రకారం... కల్వకుర్తి మండలం జిల్లెల గ్రామానికి చెందిన వెంకటయ్యగౌడ్ అనే రైతు వ్యవసాయ పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గడ్డి మేస్తున్న గేదె విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు 50వేలు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న గౌడ సంఘం నాయకులు

కల్వకుర్తి, జనవరి 7 : కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలం అవురపల్లిలో సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆదివారం నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. దళిత బహుజన వీరుడు గోల్కొండ చక్రవర్తి సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం పిరికిపందెల చర్య అని వారు హెచ్చరించారు. తక్షణమే బాధితులను గుర్తించి శిక్షించాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో గౌడ సంఘం నాయకులు సదానందంగౌడ్, రుక్కులుగౌడ్, ఆనంద్‌గౌడ్, విజయ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, దామోదర్‌గౌడ్, రవిగౌడ్, రమేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

లింగ బలిజ సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



జిల్లా గౌరవ అధ్యక్షుడు కేఎస్ సురేష్

కందనూలు, జనవరి 7: నాగర్‌కర్నూల్ జిల్లా వీరశైవ లింగాయత్, లింగబలిజ సంఘం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కొండ వీరన్న సమక్షంలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ సమా వేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కేఎస్ సురేష్, అధ్యక్షుడిగా కేంచా గిరిజా శంకర్, ప్రధాన కార్యదర్శిగా రాజేష్‌కుమార్, కోశాధికారిగా కల్లపు రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా ఎ.శివశంకర్, సాంబశివుడు, మల్లేష్, కేఎస్ సిద్ధయ్య, శంకరయ్య, సంయుక్త కార్యదర్శులుగా ఆనం ద్‌కుమార్, శెట్టి రాజేష్, భద్రయ్య, విశ్వనాథం, సిద్ధయ్య, ప్రచార కార్యదర్శులుగా సోమిశెట్టి శ్రీనివాసులు, శివశంకర్, సలహాదారులుగా జగత్‌చంద్రయ్య, ఆకుల సాంబయ్య, వీరేశలింగం, ఆకుల సాంబయ్య, బాలశివుడు, సోమశేఖర్, ఆకుల శంకర్, రాష్ట్ర కమిటీలో నాగ రవిశంకర్, శివకుమార్, రాజేష్, ఆకుల రవిశంకర్, యువజన సంఘం గౌరవ అధ్యక్షుడిగా వీరేందర్, అధ్యక్షుడిగా మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా శెట్టి సతీష్, ఉపాధ్యక్షులుగా రాజేష్, అమర్, గంగాధర్, కార్యదర్శి రాజు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

కోడేరు, జనవరి 7: సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని మైలారం గ్రామంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమ జట్టు పేరు నమోదు చేసుకోవడానికి ఎంట్రీ ఫీజు వెయ్యి రూపాయలు ఈ నెల 8న సాయంత్రం చెల్లించాలని జట్టు డ్రా అదే రోజు తీయబడుతుందన్నారు.